# 16

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# ముగింపు

దీనితో “మతశాఖలు లేని క్రైస్తవ్యం” అనే మన పరిశీలన ముగించబడుతుంది. ఈ పరిశీలన కొంతవరకు మేలు చేస్తుందని నిరీక్షింపబడుతుంది. అవి నాకు నిజంగా ఉంటే, దీనిని వ్రాయడంలో, పాండిత్యాన్నిగాని, తర్క శాస్త్రపు మేధస్సునుగాని ప్రదర్శించడానికి నేను పాటుపడలేదు. ఇందులో నాకు ఒకే ఉద్దేశముంది: అదేమంటే – ఇది తేటగాను, సరళంగాను ఉండాలి. నేను స్పష్టంగాను, లేఖనానుసారంగాను విషయాన్ని చెప్పి యున్నట్టయితే, నేను సంతృప్తుడనై ఉంటాను. ఈ పనికి వేరే డిఫెన్స్ నాకు ఏదీలేదు. విమర్శకులు విమర్శింప బూనుకుంటే, నేను ఉపదేశించిన పాఠాన్ని ధారాళంగా విమర్శింపవచ్చు.

ఆత్మల రక్షణకును, పరిశుద్ధుల ఏకత్వానికిని, సంఘం మరి ఎక్కడ నాటబడినా సరే – అది బలపరచబడడానికిని ఈ పరిశీలనలో బోధింపబడిన సత్యాన్ని దేవుడు ఉపయోగించుకుంటాడని నా ప్రార్థన. నేను చనిపోయిన తరువాత – “అతడు క్రైస్తవుడు” అని అంటే నాకు అదే చాలు. ఆత్మలోను, ఆసక్తిలోను, ధైర్యంలోను, నేను క్రీస్తును అనుసరించే వాడను. నేను ఆయనకు – ఆయనకు మాత్రమే చెందినవాడను; యేసు తప్ప వేరొక ఏలిక నాకు లేదు; నా పౌరత్వం పరలోకంలో ఉంది; నిజంగా, నేను భూమిమీద యాత్రికుడను పరదేశిని. మంచిని జరిగించి, చెడ్డను అరికట్టడం, దుష్టత్వాన్ని జయించడం – ఆయన ద్వారా ఆయనను బట్టి లోకాన్ని దీవించడం, ఆయన పరిశుద్ధ జీవితాన్ని నరుల మధ్య ఫలింపజేయడం నా జీవిత లక్ష్యమైయుంది. ఆయన రక్తానికి ప్రతిగా నా జీవితం ఆయనకు తిరిగి సమర్పించినట్టు చెప్పబడాలి. అంతకు మించి మరి దేనిని ఒక క్షణమైనా కోరను.